# హరీశ్ రావ్.. రాజీనామా చెయ్..

## సిద్ధిపేటలో నేనే పోటీ చేస్తా

## మాజీ మంత్రికి మైనంపల్లి హన్మంతరావు సవాల్



**విశ్వంభర, హైదరాబాద్:** హరీష్ రావు ఆగస్టు 15 న రాజీనామా చెయ్ సిద్ధిపేట లో నేను పోటీ చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హన్మంతరావు సవాల్ విసిరారు. ఒక్క హరీష్ కాదు సిద్ధిపేటలో ఎవరూ ఏ అన్యాయం చేసినా తాను ఉన్నానని భరోసా ఇచ్చారు. సిద్ధిపేటలో చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి మీద పలు పోలీస్ స్టేషన్లలో అనేక కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. చక్రధర్ కు అండగా మేమున్నాం,హరీష్ రావు నమోదు చేయించిన కేసులు తప్పుడు కేసులుగా నమోదు అయినవని పోలీసు అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలోనే మెదక్ లో 2 సార్లు గెలిచినా... నా కొడుకును కూడా గెలిపించుకున్నానని గుర్తు చేశారు. మెదక్ లో నేను చేసిన అభివృద్ధిని చూసి మెదక్ ప్రజలు ఆశీర్వధిస్తున్నారని.. పార్లమెంటు ఎన్నికలలో మల్కాజిగిరి, మెదక్, కంటోన్మెంట్ లలో బంపర్ మెజారిటీ తో గెలుస్తుందని జోస్యం చెప్పారు. వామ పక్షాలతో కలిసి పని చేస్తున్నాం, మా పని మేం చేస్తున్నాం,వాళ్ళ పని వాళ్ళు చేస్తున్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆరెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అయోమయంలో, భ్రమలో బి ఆర్ ఎస్ కు ఓట్లు వేశారని.. ఈ సారి వేయరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి ముఖ్య కారణం రేవంత్ రెడ్డి ఆయన కష్టమేనన్నారు రేవంత్ రెడ్డి వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం అయిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన వారు చెప్పిన ముఖ్య సమాచారం గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గా ఉన్న కె సి ఆర్,హరీష్ రావు,కేటీఆర్ అని స్పష్టం చేశారు. హరీష్ రావు పేరు మీద ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మిషన్ కాకతీయ పేరుతో చెరువు మీద నాలుగు తుమ్మ చెట్లు నాటి కోట్ల రూపాయలు కొల్లగొట్టారని.. కాళేశ్వరం పేరుతో వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. హరీష్ రావు అరెస్టు కావడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ అంశంపై హరీష్ రావు, రేవంత్ రెడ్డి మధ్య సవాళ్లు చోటు చేసుకున్నాయి. ఆగస్టు పదిహేనో తేదీలోపు రుణమాఫీ చేయకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని హరీష్ రావు సవాల్ చేశారు. ఆ సవాల్ కు రేవంత్ రెడ్డి అంగీకరించారు. ఆగస్టు పదిహేనులోపు రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తానని.. చేస్తే హరీష్ రావు చేయాలన్నారు. దీంతో హరీష్ రావు రాజీనామా చేస్తానని లేఖ తీసుకుని.. అమరవీరుల స్థూపం దగ్గర జర్నలిస్టులకు ఇచ్చారు. అయితే అది స్పీకర్ ఫార్మాట్ లో లేదన్న విమర్శలు వచ్చాయి. ఈ సవాళ్ల పరంపర అలా సాగుతూనే ఉంది. .

# రేవంత్ సర్కారుని పడగొడతామన్న వారే పడిపోతారు

- ఐదేళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి డోకా లేదు
- బీజేపీ అభ్యర్థి మాధవీలత రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు
- 400 సీట్లు రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకే ..
- ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఐదేళ్ల పాటు ఎలాంటి డోకా లేదని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. తాను ప్రజల మధ్యనే ఈ విషయం రేవంత్ రెడ్డికి చెప్పానని తెలిపారు. అభివృద్ధి, మతపర శాంతి కోసం రేవంత్ ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని చెప్పారు. రేవంత్ సర్కారుని పడగొడతామన్న వారే పడిపోతారని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. బీజేపీ అభ్యర్థి మాధవీలత రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో అశాంతి సృష్టించాలని బీజేపీ ప్రయత్నిస్తుందని చెప్పారు. మతపర గొడవలు సృష్టించాలన్నదే మాధవీలత అజెండా అని ఆరోపించారు. రిజర్వేషన్లను తొలగించాలన్నదే బీజేపీ లక్ష్యమని అసదుద్దీన్ తెలిపారు. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకే బీజేపీ 400 సీట్లు సాధించాలనుకుంటోందని చెప్పారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో పతంగి ఎగురుతుందని, బీజేపీ ఖతం అవుతుందని అన్నారు. తమ పార్టీ కోసం నల్గొండ గద్దర్ మంచి పాట ఇచ్చారని చెప్పారు. పనితీరును చూసి, గద్దర్ మంచి లిరిక్స్ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ, ఏపీలో పార్టీ ప్రచారం కోసం ఈ పాట ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

# ఆయన కళ్ళు.. ఇద్దరికి వెలుగులు..!

- మరణలోనూ మహోపకారం
- నేత్రాదానం చేసిన సింగరేణి మాజీ కార్మికుడు
- అవగాహన కల్పించిన మాజీ సర్పంచ్ మల్లీశ్వరి-శ్రీనివాస్
- ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించిన నేత్రాలు



**విశ్వంభర - రామగుండం :** మరణించినా.. ఆయన కళ్ళు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. మరో ఇద్దరు అంధులకు ఆయన నేత్రాలు వెలుగులు ప్రసాదించాయి. రామగుండం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు, గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు ఆర్షనపల్లి మల్లయ్య(68) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మల్లయ్య నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి కంటి చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు... గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆర్షనపల్లి మల్లీశ్వరి-శ్రీనివాస్ అవగాహన కల్పించారు. దింతో దుఃఖంలో కూడా మల్లయ్య నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లయ్య నేత్రాలను, ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ రాజన్న సహకారంతో సేకరించి హైదరాబాద్ కు తరలించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి మృతుడు మల్లయ్య నేత్రాలను దానం చేసిన ఆయన భార్య సుశీల, కొడుకు, కోడలు సంతోష్-మేఘన ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శులు భీష్మాచారి, కే.ఎస్.వాసు, జిల్లా అధ్యక్షుడు ఆరపెల్లి రాజమౌళి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి తోపాటు మాజీ సర్పంచ్ ఆర్షనపల్లి మల్లీశ్వరి-శ్రీనివాస్, గ్రామస్థులు మారం వెంకటేష్, రవి అభినందించారు. మల్లయ్య మృతిపట్ల వారు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.





వజీర్ ప్రకాష్ గౌడ్ టీపీసీసీ ప్రచార కమిటీ కో- కన్వీనర్

CRIMSON INSTITUTE OF TECHNOLOGY
(A Muslim Minority Institution, Approved by AICTE, affiliated to JNTU Hyderabad)
Moghal Campus, Bandlaguda, Chandrayanagutta 'X' Road, Hyderabad- 500 005, TS

*Approval Awaited



Crimson Institute of Technology established in the year 2002 under the aegis of 'Moghal Educational Society' with 'Muslim Minority Status' to cater the technical education needs of deserved people. It reformed in recent years to serve the software Industry needs by restricting to B Tech CSE and allied courses.

Also it made an effort to reach the people by cutting down tuition fees to the lowest possible and reimbursing 50%-100% through government scholarships apart from Minority scholarship.

Hence a student joining in B Tech courses of Crimson Institute of Technology would pay nothing or a maximum Rs 45,000 PA.

We ensure good laboratory facilities and quality education without compromise.

| Courses offered - Admission Intake | |
|---|---|
| B. Tech- Computer Science and Engineering (CSE) | 180 |
| B. Tech- CSE (Data Science) | 60 |
| B. Tech- Artificial Intelligence and Machine Learning (AIML) | 60 |
| B. Tech- CSE(AIML) | 180 |
| Master of Business Administration (MBA) | 180 |

TS EAPCET / EAMCET Admission code: CRIT
Website: www.crimsonit.ac.in
Admission Contact: 8374953666, 8374998777